భారతీయ జనతా పార్టీ - తెలంగాణ
**BHARATIYA JANATA PARTY**
**Telangana**
www.bjptelangana.org

Dr. Shyamaprasad Mukherjee Bhavan
Opp: Exhibition Grounds
Nampally, Hyderabad -500 001.
☎:040-24653311, 24653535
Fax: 040-24653929
e mail:**bjptgonline@gmail.com**

తేది: 15.08.2018

# పత్రికా ప్రకటన

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డా॥కె.లక్ష్మణ్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ పి.మురళీధర్ రావు, బిజెపి శాసనసభ పక్ష నాయకులు శ్రీ జి.కిషన్ రెడ్డి, బిజెపి శాసనమండలి నాయకులు శ్రీ ఎన్.రామ్‌చందర్ రావు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు శ్రీ చింతా సాంబమూర్తి, శ్రీ మంత్రి శ్రీనివాసులు, మాజీ శాసనసభ్యులు శ్రీ బద్దం బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రజలందరికీ 72వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణకోసం సమగ్రమైన చట్టాన్ని, బిసి అభ్యున్నతి, సంక్షేమం, హక్కుల కోసం జాతీయ బీసీ కమిషన్‌కు రాజ్యాంగబద్ధత కల్పించడంతో పాటు, బీసీ వర్గీకరణకు శ్రీకారం చుట్టి చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని శ్రీ నరేంద్రమోదీ గారు తీసుకున్నారు. గొప్ప మానవతావాది ప్రధాని శ్రీ నరేంద్రమోదీ. ఆనాడు అణగారిన వర్గాల కోసం హక్కుల కోసం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పాటుపడితే, నేడు ఎస్సీ, ఎస్టీ, బిసిలతోపాటు పేద వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం పెద్దపీట వేస్తూ వారి హక్కులను కాపాడుతూ విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటుండడంతో పాటు దేశ ఔన్నత్యానికై పాటుపడుతూ అభినవ అంబేద్కర్‌గా దేశ ప్రజలు శ్రీ నరేంద్రమోదీ గారిని కొనియాడుతూ, నీరాజనాలు పలుకుతున్నారు. దీనికి బిజెపి కార్యకర్తలుగా గర్వపడుతున్నాం.

50 సంవత్సరాల పాటు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల ప్రయోజనాలను విస్మరించింది. రైతులు రైతు కూలీలు శ్రామిక వర్గాలు కుల వృత్తుల మీద ఆధారపడి జీవిస్తున్న పేదలను అభివృద్ధిలోకి తీసుకురావడానికి పంచవర్ష ప్రణాళికలు రూపొందిస్తే గ్రామీణ-పట్టణ ప్రజల మధ్యన అంతరాలను సృష్టించింది. పేద-ధనిక మధ్య వ్యత్యాసంతో కాంగ్రెస్ పార్టీ పరిపాలన సాగించింది. శ్రీ నరేంద్రమోదీ గారు గ్రామీణ ప్రజలకు పెద్దపీట వేస్తూ రైతాంగానికి ఆపద్బాంధవుడిగా కొనియాడబడుతున్నాడు. 72వ స్వాతంత్ర దినోత్సవాన్ని 50శాతం పైగా ఉన్న బీసీ సామాజికవర్గానికి అసలుసిసలైన స్వతంత్ర దినోత్సవం భావిస్తున్నారంటే అది అతిశయోక్తికాదు. బీసీల హక్కులు, ప్రయోజనాలు, సంక్షేమం కాంగ్రెస్ పాలకులు విస్మరిస్తే .ఆర్థిక,సామాజిక ఫలాలు చిట్టచివరి వ్యక్తి కూడా అందాలనే అంత్యోదయ సిద్ధాంతంతో బీసీ వర్గీకరణకు శ్రీ నరేంద్రమోదీ గారు శ్రీకారం చుట్టారు. యావత్ బిసి సమాజం శ్రీ నరేంద్ర మోదీ గారిని కొనియాడుతున్నది. సుప్రీంకోర్టు తీర్పుతో ఎస్సీ, ఎస్టీ చట్టానికి నిర్వీర్యం అవుతుందేమోనన్న ఆందోళన ఆయా వర్గాల్లో రావడంతో దాన్ని మరింత పటిష్టవంతంగా చట్టాన్ని రూపొందించడం జరిగింది. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సమాజంలోని అట్టడుగు వర్గాల పైకి తీసుకురావడానికి ఆర్థికంగా, సామాజికంగా, అన్నిరంగాల్లో విస్మరించబడ్డ వారికి హక్కులు కల్పించడానికి రాజ్యాంగంలో అనేకమైన అంశాలను పొందుపరచడం జరిగింది.

ఎంతో మంది బలిదానాలు చేసి నేడు మనం స్వతంత్రం జరుపుకొనేవిధంగా, భారత పౌరులుగా ఉండేలా మనకు హక్కులు కల్పించారు. వారి త్యాగాలు, వారి స్ఫూర్తి వృథా కాకుండా నవభారత నిర్మాణం కోసం శ్రీ నరేంద్రమోదీ అడుగుజాడల్లో నడిచేందుకు కార్యకర్తలందరూ సంసిద్ధులు కావాలని కోరుతున్నాం. పేదరిక నిర్మూలన, కులరహిత సమాజం, మత ప్రస్తావన లేని రాజ్యం, ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకిలించి మనమంతా భారతీయులం అనే జాతీయ భావన కలిగించే నవభారత నిర్మాణంలో మనం కూడా శ్రీ నరేంద్రమోదీ గారితో పాటు అడుగులేసి ముందుకు సాగాలని కోరుకుందాం.

అవినీతి బురదలో కూరుకుపోయిన కాంగ్రెస్, ఆ బురదను బీజేపీకి అంటించాలని చేసిన ప్రయత్నమే రాహుల్ గాంధీ రెండురోజుల హైదరాబాద్ పర్యటన. అవినీతి కుంభకోణాల్లో పరిపాలన సాగించిన కాంగ్రెస్ పార్టీకి శ్రీ నరేంద్రమోదీ గారి ప్రభుత్వంపై వేలెత్తి చూపే నైతిక హక్కు లేదు. నాలుగున్నర సంవత్సరాలలో చిన్న అవినీతి మచ్చ లేకుండా పారదర్శకతతో జవాబుదారితనంతో చక్కటి పరిపాలన సాగిస్తున్నారు. అలాంటి పరిపాలనను కాంగ్రెస్ పార్టీ సహించలేక, జీర్ణించుకోలేక బురద చల్లే కార్యక్రమాన్ని చేపట్టింది. ఇలాంటి వాటిని దేశ ప్రజలు నమ్మరన్న విషయాన్ని గుర్తించాలి. రాహుల్ గాంధీ కుటుంబ పాలన గురించి మాట్లాడడం దానికి కేసీఆర్ మా కుటుంబ పాలన మీ కుటుంబ పాలన కంటే చాలా బాగుందని మాట్లాడడం అంటే కాంగ్రెస్ టిఆర్ఎస్ రెండూ దొందూదొందే అని ప్రజలకు తెలుసు. వారసత్వ కుటుంబ పాలనకు ప్రజలు చరమగీతం పాడడం ఖాయం. తెలంగాణ కోరుకున్నది తెచ్చుకున్నది కుటుంబ పాలన కోసం కాదనే విషయం ఈ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు గ్రహించాలి. నాలుగున్నర సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వం ఆ కుటుంబానికే పరిమితం అయ్యింది.

తెలంగాణ విమోచన దినోత్సవం కోసం నిజాం పైన ఈ ప్రాంత ప్రజలు అనేక పోరాటాలు చేశారు. ఎంతోమంది తమ ప్రాణాలను బలిదానం చేశారు. దేశంలో ఆగస్టు 15 1947న స్వాతంత్ర్యం వస్తే తెలంగాణకు సెప్టెంబర్ 17 1948న విమోచన జరిగి స్వతంత్రం సిద్దించింది. ఆనాడు రజాకార్ల దురాగతాలు ఎదుర్కొన్న ఈ ప్రాంత ప్రజలు తమ ప్రాణాలను ఫణంగా పెట్టారు. కొమరం భీమ్, చాకలి ఐలమ్మతో పాటు ఎంతోమంది నిజాం సైన్యాన్ని ఎదుర్కొన్నారు. ఆనాటి పోరాట

భారతీయ జనతా పార్టీ - తెలంగాణ
**BHARATIYA JANATA PARTY**
**Telangana**
www.bjptelangana.org

Dr. Shyamaprasad Mukherjee Bhavan
Opp: Exhibition Grounds
Nampally, Hyderabad -500 001.
✆:040-24653311, 24653535
Fax: 040-24653929
e mail:**bjptgonline@gmail.com**

యోధులను, బలిదానాలను విస్మరించి నేటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఎంఐఎం పార్టీకి దాసోహమంటూ సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించడం లేదు. ఎంఐఎం పార్టీకి టీఆర్ఎస్ మోకరిల్లుతున్నది. 15 ఆగస్టున ఏవిధంగా అయితే ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నామో అదేవిధంగా సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం జరుపుకోవాలంటే రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావాలి.

రాహుల్ గాంధీ మీడియా స్వేచ్ఛ గురించి మాట్లాడడం హాస్యాస్పదం. శ్రీమతి ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించి మీడియాకు సంకెళ్లు వేసి మీడియాను, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన విషయాన్ని వారు మర్చిపోయారేమో కానీ ప్రజలు మర్చిపోలేదు.

శ్రీ నరేంద్రమోదీ గారు దేశ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా 'ఆయుష్మాన్ భారత్' కార్యక్రమం ద్వారా పది కోట్ల కుటుంబాలకు దాదాపు 50 కోట్ల ప్రజలకు మేలుచేసే రూ.5 లక్షల ఆరోగ్య బీమా ప్రవేశపెట్టడం రాష్ట్రంలో ఉన్న ప్రజలకు ఈ పథకంలో భాగస్వామ్యం చేసే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరుతున్నాం. పేదరిక నిర్మూలన కోసం, ఆయుష్మాన్ భారత్ కోసం, ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన, సురక్ష బీమా, ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా, అటల్ పెన్షన్, మహిళల గౌరవం కాపాడడానికి 7కోట్ల 50 లక్షల మరుగుదొడ్ల నిర్మాణం, ఉజ్వల పథకం, పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికి ప్రతి ఒక్కరికి చేరే విధంగా ఈనెల 17 నుంచి 26 వరకు సామాజిక వారోత్సవాల పేరుతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము. టీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలు, కుటుంబ పాలన, అవినీతి తదితర వాటిని తీసుకెళ్తూ మాట తప్పిన రాష్ట్ర ప్రభుత్వంపై మార్పు కోసం బిజెపి ఉద్యమం చేపట్టనుంది. టిఆర్ఎస్ నియంత్రిత విధానాలు, కాంగ్రెస్ అవినీతి కుంభకోణాలపై ప్రజల్లో చైతన్యం తీసుకొస్తాం. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా భారతీయ జనతా పార్టీ సిద్ధంగా ఉంది. రెండో విడత జన చైతన్య యాత్రలో భాగంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమానికి శ్రీకారం చుడుతుంది

శ్రీ పి.మురళీధర రావు మాట్లాడుతూ...భారతీయ జనతా పార్టీకి పార్టీ కన్నా దేశమే మొదటి ప్రాధాన్యత. దేశానికే అంకితం, దానికే ప్రాధాన్యం ఇవ్వాలనే పద్ధతిలో ముందుకు సాగుతున్నది. దేశం ముఖ్యంగా ఐక్యంగా ఉంచడానికి సైనికులు అంతర్గతంగా ఉగ్రవాదానికి వేర్పాటువాదానికి వ్యతిరేకంగా పోరాటం చేసి అసువులు బాసిన దేశభక్తులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాం. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దేశ ప్రజలకు ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. ఇది బీద బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం అట్టడుగు వర్గాలకు భరోసా ఇస్తుందన్న నమ్మకం. స్వతంత్రం అంటే 125 కోట్ల మందికి ఆరోగ్యం సామాజిక భద్రత, ఉపాధి అవకాశాలు, ప్రజాస్వామ్య అధికారాలు కలిగి ఉండడమే నిజమైన స్వాతంత్రం అవుతుంది. పదికోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూర్చే ఆయుష్మాన్ భారత్ పథకం, జాతీయ బిసి కమిషన్‌కు రాజ్యాంగ భద్రత కల్పించిన ప్రభుత్వం, ఎస్సీ ఎస్టి చట్టానికి మరింత భద్రత కల్పించే దేశ భద్రత, సమృద్ధి విషయంలో, ఉపాధి విషయంలో దేశ గౌరవాన్ని ప్రపంచం ముందు మరింత ఉన్నతంగా ఉండడానికి శ్రీ నరేంద్రమోదీ గారు నిరంతరం కృషి చేస్తున్నారు

ఈ సందర్భంగా శ్రీ బండారు దత్తాత్రేయ.... మాట్లాడుతూ దేశ సమైక్యత, సమగ్రత చాలా ముఖ్యం. దేశం కోసం సైనికులు త్యాగాలు ఆత్మార్పణ చేస్తుంటే కొంత మంది రాజకీయ నాయకులు రాజకీయం చేయడం సరైంది కాదు. ఇక్కడ నివాసం ఉంటున్న అక్రమ చొరబాటుదారులపైన వారిపైన తెలంగాణ ప్రభుత్వం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. హైదరాబాదులో చాలామంది అక్రమంగా ఇతర దేశాల నుంచి వచ్చినవారు ఉన్నట్లుగా సమాచారం ఉంది. రాష్ట్రాలలో శాంతి భద్రత సంబంధించి అక్రమ చొరబాటుదారుల విషయంలో అప్రమత్తంగా ఉండి చొరబాటుదారులను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. శాసన వ్యవస్థకు, న్యాయవ్యవస్థకు పోరాటం జరగడం... న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో పాటు అసెంబ్లీలో తమకు మెజారిటీ ఉందని అసెంబ్లీలో చేసిన వాటికి కట్టుబడి ఉంటామని ఇదే సుప్రీమ్ అని ముఖ్యమంత్రి అనుకోవడం ఎంతవరకు సమంజసం అన్నది రాష్ట్ర ప్రజలు గ్రహించాలి.

బిజెపి సినిమా సెల్ ఆధ్వర్యంలో టీఫిల్మ్స్.ఇన్ అనే వెబ్‌సైట్‌ను డా॥ కె.లక్ష్మణ్, పి.మురళీధర్ రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సినిమా సెల్ నాయకులు సీ.వి.ఎల్.నర్సింహారావు,మండడి అరవింద్ రెడ్డి,దేవులపల్లి మురళీ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఇందిరా పార్కు,ముషీరాబాద్ ఎం.ఎల్.ఎ. క్యాంప్ కార్యాలయం,బండమైసమ్మ చౌరస్తా,సాయిరాం హైస్కూల్,లలితా నగర్ అదిక్‌మెట్, జెమినీ కాలనీ-రాంనగర్, బాగ్‌లింగంపల్లి, పి ఎన్ టి కాలనీ, కవాడిగూడ టిఆర్టి క్వార్టర్స్, అడికమెట్, వివేకానంద స్కూల్ కవాడిగూడ, మహాత్మా నగర్ భోలక్‌పూర్, రాంనగర్ గుండు ఫకీర్ వాడ ముషీరాబాద్, బండ మైసమ్మ చౌరస్తా కవాడిగూడ, అంజయ్య నగర్ అడిక్‌మెట్, అశోక్ నగర్ వీధి నెంబర్ 4, గాంధీనగర్ లలో ముషీరాబాద్ శాసనసభ్యులు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డా॥కె.లక్ష్మణ్ జాతీయ జెండాను ఎగరవేశారు.

**కార్యాలయ కార్యదర్శి**